## నీటి వసతి కూడా కల్పించలేరా?

● ఎమ్మెల్యే మాధవరం



ఇఫ్తార్ విందులో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**హైదర్‌నగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ఎర్రబల్లి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన రంజాన్ తోఫా, ఇమామ్‌లకు నూతన దుస్తుల పథకం ఆదర్శనీయమని కొనియాడారు. ప్రస్తుత ప్రభుత్వం కనీసం నీళ్లు కూడా అందించలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. ఇప్పటికైనా నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో ముస్లిం మైనారిటీలు హాజరయ్యారు.

## కొత్త కార్యవర్గం ప్రమాణం

**అల్లాపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ సంక్షేమ సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్త కార్యవర్గం మంగళవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేసింది. కార్యక్రమంలో కార్పొరేటర్ సబీహ బేగం, ఎండి.గౌసుద్దీన్‌తో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంక్షేమ సంఘానికి అధ్యక్షుడిగా కృష్ణారావు, ఉపాధ్యక్షుడిగా ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా జి. వెంకటరమణాచారి, సంయుక్త కార్యదర్శిగా విష్ణువర్ధన్‌రెడ్డి, కోశాధికారిగా బి. శ్రీలత ప్రమాణం చేశారు.

## 'నీకు నేనున్నా'

● క్యాన్సర్ బాధితుడికి మంత్రి శ్రీధర్‌బాబు భరోసా



నితిన్‌కు క్రికెట్ కిట్ అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్ సిటీ, మార్చి25 (ఆంధ్రజ్యోతి):** " నీకు నేనున్నా.. అని క్యాన్సర్ బాధితుడు నితిన్‌కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భరోసా ఇచ్చారు. "క్రికెటర్ అవ్వాలనేది నా కలని చెబుతూ ఆ యువకుడి కోరిన కోరిక మేరకు అప్పటికప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి ఇచ్చి అభిమానం చాటారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ యువకుడి మాటలు విని మంత్రి చలించిపోయారు. విషయాని కొస్తే.. భూపాలపల్లి జిల్లా పాలిమల మండలం సర్వాయిపేటకు చెందిన బౌథ్ నితిన్ క్యాన్సర్ బారినపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. హైదరాబాద్‌లోని స్పర్ష్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న శ్రీధర్‌బాబు మంగళవారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా 'సార్, నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పెద్ద క్రికెటర్ కావాలనేది నా కల. నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సర్' అని నితిన్ అన్న మాటలకు మంత్రి కన్నీరు పెట్టుకున్నారు. వెంటనే క్రికెట్ కిట్ తెప్పించి నితిన్‌కు ఇచ్చారు. సొంత అన్నలా నీకు నేనున్నా అంటూ భరోసా ఇచ్చారు.

## అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం



భూమిపూజలో పెద్దపల్లి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు

**కూకట్‌పల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. కూకట్‌పల్లి డివిజన్ దయార్‌గూడాలో సింగూరి పాండు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షెడ్ భూమి పూజలో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంటేశ్వర్లుతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రానికి అవసరమైతే ప్రభుత్వం నుంచి నిధులు అందేలా చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల రమేశ్, అంబేడ్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి



వీసీకి వినతి పత్రం ఇస్తున్న బీజేవైఎం నాయకులు

**హైదర్‌నగర్,మార్చి25(ఆంధ్రజ్యోతి):** జేఎన్‌టీయూలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, సందీప్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం వర్సిటీ వైస్‌చాన్సలర్ కిషన్‌కుమార్‌రెడ్డిని కలిసి వారు వినతి పత్రం అందజేశారు. వర్సిటీలోని హాస్టల్ విద్యార్థుల సమస్యలు, బీటీఏ, ఎంటీఏ కోర్సుల్లో నెలకొన్న సమస్యలు, స్పోర్ట్స్ మెటీరియల్ తదితర వాటి గురించి చర్చించారు. కార్యక్రమంలో నాయకులు ఎత్తరి రమేష్, రంజిత్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల పరిశీలన

**హైదర్‌నగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** హైదర్‌నగర్ జలవాయువిహార్‌లో జరుగుతున్న సీసీరోడ్డు పనులను జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. గడువులోగా పనులు పూర్తిచేయాలని సూచించారు. స్థానికంగా ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మురుగు.. పరుగు

● దీనబంధు కాలనీ నుంచి వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వరకు.. ● వెదజల్లుతున్న దుర్వాసన

● ఇబ్బందుల్లో ప్రజలు ● మురుగులోనే వాహనదారుల ప్రయాణం



దీనబంధు కాలనీ రోడ్డుపై పారుతున్న మురుగు

**కూకట్‌పల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గానికి నగరంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆకాశంనంటే బహుళ అంతస్తులు...పెద్ద పెద్ద షాపిగ్‌మాల్స్, బడా విద్యాసంస్థలు కనిపిస్తాయి. అయినా కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్‌పల్లి డివిజన్‌లో మాత్రం ఇప్పటికే పాత సమస్యలే వెంటాడుతూ ఉన్నాయి. ప్రస్తుతం జనాభా సంఖ్య రెట్టింపు అయ్యింది. కానీ డ్రైనేజీ వ్యవస్థ మాత్రం అలాగే ఉంది. ఈ విషయమై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

### ఈ కాలనీలో పారుతున్న మురుగు

దీనబంధు కాలనీలో వారం క్రితం డ్రైనేజీ సమస్యపై ఫిర్యాదు ఇస్తే జలమండలి ఉద్యోగులు తాత్కాలిక మరమ్మతు చేసి చేతులు దులుపుకొన్నారు. మళ్లీ అదే సమస్య పునరావృతమైంది.. దీంతో దీనబంధు కాలనీ నుంచి మొదలుకుని వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ వరకు ఉన్న రహదారిపై మురుగు పారుతుంది. నీరు దుర్వాసన వెదజల్లుతుండటంతో కాలనీవాసులు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కుత్బుల్లాపూర్, షాపూర్, జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి, హైటెక్‌సిటీవైపు నిత్యం వేలాది మందిపై దారిలో ప్రయాణిస్తుంటారు. ఇలా రోడ్డుపై మురుగు పారుతూ ఉండటంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ఇప్పటికైనా వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపించాలని జలమండలి అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు.

### సమస్యను వెంటనే పరిష్కరిస్తాం

దీన్‌బంధు కాలనీలో మురుగు సమస్య మా దృష్టికి వచ్చింది. దాన్ని వెంటనే పరిష్కరిస్తాం. కాలనీల్లో మురుగునీరు పారకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకుంటున్నాం.

\- నాగప్రియ, జలమండలి, డీజీఎం

### ఎవరికీ పట్టడం లేదు



దీనబంధు కాలనీ ప్రజలు.. మురుగునీటితో నరకయాతన పడుతున్నారు. ఈ విషయాన్ని పాలకులు, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. పాత పైపులను తొలగించి వీలైనంత త్వరగా పెద్దసైజు డ్రైనేజీ పైపులైన్‌లు వేస్తే సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుంది. వీలైనంత త్వరగా పరిష్కరించాలి.

\- బాలుయాదవ్, 121 డివిజన్ పార్ట్1, బీజేపీ అధ్యక్షుడు



మ్యాన్‌హోల్ నుంచి పొంగుతున్న మురుగు

# మద్యం మత్తులో కారు డ్రైవర్ బీభత్సం

● పోలీసుల అదుపులో కారు డ్రైవర్



ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్న వాహనం



చికిత్స పొందుతున్న సాయికీర్తి



పోలీసుల అదుపులో అనిల్

**బాలానగర్, మార్చి 25(ఆంధ్రజ్యోతి):** మద్యం మత్తులో ఓ వ్యక్తి కారును అతివేగంగా నడుపుతూ రోడ్డుపై వెళుతున్న యువతిని ఢీ కొట్టాడు. ఈ ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి ఐడీపీఎల్ చౌరస్తా గూడెన్‌మెట్ వద్ద చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. గూడెన్‌మెట్ సుమిత్రానగర్‌లో నివసించే వినోద్ కుమార్తె సాయి కీర్తి(19) మంగళవారం షాపూర్‌నగర్‌లో స్నేహితురాలిని కలిసేందుకు వెళ్లింది. తిరిగి వస్తుండగా ఐడీపీఎల్ చౌరస్తా వద్ద బస్సు దిగిన ఆమె ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎక్కేందుకు నడుచుకుంటూ వెళుతోంది. బల్కంపేటకు చెందిన గోగం అనిల్(26) అనే వ్యక్తి వేగంగా కారు నడుపుతూ వచ్చి ఆమెను వెనుక నుంచి ఢీ కొట్టాడు. దీంతో ఆమె కింద పడడంతో గాయాలపాలైంది. అతడు కారును ఆపకుండా వెళ్లిపోయాడు. గమనించిన ట్రాఫిక్ పోలీసులు, స్థానికులు కారును వెంబడించి ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కారును అడ్డుకుని బాలానగర్ పోలీసులకు అప్పగించారు. అతడు గత రాత్రి మొయినాబాద్‌లో పార్టీలో మద్యం సేవించాడని, డ్రంకెన్ డ్రైవ్ టెస్టులో 143 పాయింట్లు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో గాయాలపాలైన సాయికీర్తిని సమీపంలో ఉన్న రివైవ్ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించి, ఆమె ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేకపోవడంతో ఇంటికి పంపించినట్టు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన అనిల్ ప్రస్తుతం బాలానగర్ పోలీసుల అదుపులో ఉన్నాడు. ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని అయినా కూడా కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

## కొత్తకుంటలో మట్టి డంపింగ్

● ప్రాంతాన్ని పరిశీలించిన రంగనాథ్

● తొలగించాలని బిల్డర్స్‌కు సూచన



కొత్తకుంట ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రంగనాథ్

**హైదరాబాద్ సిటీ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** ఖాజాగూడ కొత్తకుంటను వంశీరాం బిల్డర్స్ మట్టితో నింపుతున్నట్టు హైడ్రా గుర్తించింది. మంగళవారం కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. వెంటనే మట్టి తొలగించాలని ఆ సంస్థ ప్రతినిధులకు సూచించారు. మూడు, నాలుగు రోజుల్లో తొలగించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు సంబంధిత విభాగాల సిబ్బంది పరిశీలన చేయాలని అభిప్రాయపడ్డారు. కొత్తకుంట ఆక్రమణపై ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ఆయన ఈ ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మాదాపూర్‌లోని తమ్మిడికుంట, సున్నం చెరువులను అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. చెరువుల్లో పూడికతీత పనులు యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

### నోటీసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్

**రాయదుర్గం, మార్చి25 (ఆంధ్రజ్యోతి):** నానక్‌రాంగూడలోని మణికొండ సర్వేనంబర్ 211లోని ప్లాట్‌నంబర్ 32కు హైడ్రా అధికారులు నోటీసులు ఇచ్చారని, అయితే వాటిని ఉపసంహరించుకోవాలని బీజేపీ నాయకులు, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఇదే ప్లాట్‌లో కాళీ మాత ఆలయానికి ఇబ్బంది కలుగుతుందని, హిందువులు, భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. వెంటనే అధికారులు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉందన్నారు. నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కబడ్డీ, ఖోఖో పోటీలు షురూ



క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న వీసీ, చిత్రంలో స్పోర్ట్స్ సెక్రటరీ, పీడీ తదితరులు

**హైదరాబాద్ సిటీ, మార్చి25 (ఆంధ్రజ్యోతి):** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో వైస్‌చాన్సలర్ ట్రోఫీ పేరిట అంతర్-కళాశాల క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీకి అనుబంధ కళాశాలల నుంచి పురుషులు, మహిళల కబడ్డీ, ఖోఖో జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. క్రీడా పోటీలను ప్రారంభించిన వీసీ కిషన్ కుమార్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడాపోటీల్లో పాల్గొనడమే గెలుపుతో సమానంగా భావించాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమేనన్నారు. జేఎన్టీయూ నుంచి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులకు విశ్వవిద్యాలయం నుంచి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి దిలీప్, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్ కైలాష్ యాదవ్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్, తెలంగాణ జూడో అసోసియేషన్ సెక్రటరీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### 11 నుంచి అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 11 నుంచి 14 వరకు ఉత్సవాలు నిర్వహించాలని జేఎన్‌టీయూ నిర్ణయించింది. ఉత్సవ ఏర్పాట్లపై మంగళవారం వర్సిటీ అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల డైరెక్టర్లతో వీసీ కిషన్‌కుమార్ రెడ్డి సమీక్షించారు. మహిళా సాధికారత, మహిళల హక్కులు, రిజర్వేషన్ వల్ల చేకూరిన ప్రయోజనాలు తదితర అంశాలపై వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల నిర్వహణ కోసం అవసరమైన మేరకు కమిటీలు నియమించాలని రిజిస్ట్రార్, రెక్టార్‌లను ఆదేశించారు. వివిధ విభాగాలు, కాలేజీల్లో చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను రిజిస్ట్రార్‌కు అందజేయాలని ప్రిన్సిపాల్స్‌కు, డైరెక్టర్లకు సూచించారు.

## న్యాయవాది హత్యకు నిరసన



కూకట్‌పల్లి కోర్టు ఎదుట నిరసనలో న్యాయవాదులు

**కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోందని కూకట్‌పల్లి కోర్టు న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు న్యాయవాది ఇజ్రాయెల్ హత్యను నిరసిస్తూ కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ప్రతి కోర్టు వద్ద న్యాయవాదుల రక్షణ కోసం లైజనింగ్ పోలీస్ ఆఫీసర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణార్థం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తీసుకొచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు అంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలి

● సీఐటీయూ డిమాండ్



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆశావర్కర్ల నిరసన

**బాలానగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల గృహ నిర్బంధాన్ని నిరసిస్తూ మంగళవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ నిరసనకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు సోమవారం ధర్నా చేస్తుంటే వారిని అరెస్టు చేయడం, కొందరిని గృహనిర్బంధం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఆశావర్కర్లకు తక్షణమే రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్‌లను అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు కల్పించాలని, వారి సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్ల సంఘం నాయకులు అని, సబియా, ఆశ, భాగ్యలక్ష్మి, అపర్ణ, రేఖ, పద్మమ్మ, దీప్తి, లలిత, మంజుల, సీఐటీయూ నాయకుడు రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఇంటికే రాములోరి కల్యాణ తలంబ్రాలు

● కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ హరి



తలంబ్రాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ డీఎం హరి

**ఫతేనగర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** శ్రీరామనవమి సందర్భంగా ఏప్రిల్ 6న భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణ తలంబ్రాలను భక్తులకు నేరుగా వారి ఇంటి వద్దకే చేర్చేందుకు ఆర్టీసీ యాజమాన్యం ఏర్పాట్లు చేసిందని కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ డి.హరి తెలిపారు. కల్యాణ తలంబ్రాల పోస్టర్‌ను మంగళవారం ఆయన కూకట్‌పల్లి డిపోలో ఆవిష్కరించారు. తలంబ్రాలు కావాల్సినవారు ముందుగా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఒక్క ప్యాకెట్ ధర రూ.151గా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ప్యాకెట్‌లో రెండు ముత్యాలు కూడా ఉంటాయని చెప్పారు. ఆర్టీసీ కల్పిస్తున్న సదావకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ రమేశ్, సీనియర్ అసిస్టెంట్ చైతన్య, సీనియర్ అసిస్టెంట్ ఫైనాన్స్ కే. సరిత, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్‌ల నిర్వహణ ఇలాగేనా?

● పలు కాలనీల్లో నిరుపయోగంగా జిమ్ పరికరాలు

● పాడైన పరికరాలు.. పట్టించుకోని అధికారులు



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో దుస్థితి ఇదీ...



విరిగిపోయిన 'ఎలిప్టికల్ క్రాస్ ట్రైనర్'

**కేపీహెచ్‌బీకాలనీ/హైదర్‌నగర్, అల్లాపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** ఓపెన్ జిమ్‌ల నిర్వహణ ఇలాగేనా? అని స్థానికులు, వ్యాయామం చేసే వారు ప్రశ్నిస్తున్నారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్ల పరిధిలో పదులసంఖ్యలో ఓపెన్‌జిమ్‌లు ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణను అధికారులు విస్మరించడంతో చాలా చోట్ల జిమ్ పరికరాలు పాడైపోయాయి. కొన్ని కాలనీల్లో మాత్రం పరికరాల నిర్వహణ అధ్వానంగా ఉంది. దీంతో జిమ్ చేసేందుకు స్థానికులు భయపడుతున్నారు.

● అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్ 'రాక్ గార్డెన్' పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లోని వ్యాయామ పరికరాల పరిస్థితి కూడా అధ్వానంగా ఉంది. పరికరాల నిర్వహణ సరిగ్గా లేక ఫిట్‌నెస్ ఔత్సాహికులు వాటిని ఉపయోగించలేకపోతున్నారు. ఓపెన్ జిమ్‌లోని అనేక పరికరాలు విరిగిపోయి నెలలు గడుస్తోంది. 'ఎలిప్టికల్ క్రాస్ ట్రైనర్' పరికరం వాడాలంటేనే చిన్నారులు జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరికరాలకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



ఒకరికే పరిమితమైన 'నీ ప్రెస్' పరికరం



నితిన్‌కు క్రికెట్ కిట్ అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

## 'నీకు నేనున్నా'

- క్యాన్సర్ బాధితుడికి మంత్రి శ్రీధర్‌బాబు భరోసా
- క్రికెటర్ కావాలన్నదే నా కల .. అన్న మాటలకు చలించిన దుద్దిళ్ల
- అప్పటికప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి అందజేత

**హైదరాబాద్ సిటీ, మార్చి25 (ఆంధ్రజ్యోతి):** "నీకు నేనున్నా.. అని క్యాన్సర్ బాధితుడు నితిన్‌కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు. "క్రికెటర్ అవ్వాలనేది నా కలని చెబుతూ ఆ యువకుడి కోరిన కోరిక మేరకు అప్పటికప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి ఇచ్చి అభిమానం చాటారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ యువకుడి మాటలు విని మంత్రి చలించపోయారు.

విషయానికొస్తే.. భూపాలపల్లి జిల్లా పాలిమల మండలం సర్వాయిపేటకు చెందిన బొథ్ నితిన్ క్యాన్సర్ బారినపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. హైదరాబాద్‌లోని స్పర్శ్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న శ్రీధర్‌బాబు మంగళవారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా 'సార్, నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పెద్ద క్రికెటర్ కావాలనేది నా కల. నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సర్ అని నితిన్ అన్న మాటలకు మంత్రి కన్నీరు పెట్టుకున్నారు. వెంటనే క్రికెట్ కిట్ తెప్పించి నితిన్‌కు ఇచ్చారు. సొంత అన్నలా నీకు నేనున్నా అంటూ భరోసా ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా నన్ను నేరుగా సంప్రదించమని నితిన్ తల్లిదండ్రులకు మంత్రి చెప్పారు.



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గాంధీ, నాయకులు

## మార్తాండనగర్‌లో ఇఫ్తార్

**గచ్చిబౌలి మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** మార్తాండ నగర్‌లో మంగళవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరయ్యారు. మైనార్టీలకు ఫలహారాలు, స్వీట్లను ఆయన తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనదన్నారు. నెల రోజులుపాటు ముస్లింలు ఎంతో కఠోరదీక్షతో ఉపవాసం ఉంటారన్నారు. అయితే ఇఫ్తార్ విందుల వల్ల ప్రజల్లో సోదరభావం పెరుగుతుందన్నారు. కుల మతాలకు అతీతంగా ఈ తరహా విందు జరుపుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసయాదవ్, మైనార్టీ నాయకులు ఖాదర్, కరీంలతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆదిత్యనగర్ కాలనీలో

**మియాపూర్,మార్చి25(ఆంధ్రజ్యోతి):** రంజాన్ మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని మాదాపూర్ ఆదిత్యనగర్ కాలనీలో నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముస్లింలతో కలిసి ఆయన ప్రార్థనలు చేసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని, నిష్టతో పాటించే ఉపవాస దీక్షలు చాలా కఠినమైనవని అన్నారు. అందరూ కలిసి మెలిసి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, సాంబశివరావు, ఖాసీం, లియాకత్, శ్రీనివాస్‌చౌదరి. తిరుపతి, అబ్దుల్ మోయిజ్, అమీర్, మహమ్మద్, కరీం తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

## టీబీ నివారణపై అవగాహన ర్యాలీ

**గచ్చిబౌలి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** క్షయ ప్రారంభంలో గుర్తిస్తే నయం అవుతుందని వైద్యాధికారి డాక్టర్ ఉమాదీపిక తెలిపారు. ప్రపంచ క్షయ (టీబీ) దినోత్సవం సందర్భంగా మంగళవారం శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆదర్శనగర్, గోపీనగర్, బాపునగర్ ప్రాంతాల గుండా సాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైతే రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు కలిగి ఉంటారో వారు వెంటనే ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించాలన్నారు. ఉచితంగా పరీక్షలు చేస్తామని తెలిపారు. మందులు సైతం ఉచితంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### సత్కారం

అనంతరం జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో పలువురు ఉత్తమ సేవలు అందించిన ఆశావర్కర్లను అధికారులు ఘనంగా సత్కరించారు. శేరిలింగంపల్లికి చెందిన ధర్మజ, నల్లగండ్ల ప్రాంతానికి చెందిన స్వాతిలు అందించిన సేవలకుగాను అభినందించారు. తొలుత డాక్టర్ బి. వెంకటేశ్వర రావు చేతులమీదుగా ఆశావర్కర్లు బహుమతులు అందుకున్నారు.



వీసీకి వినతి పత్రం ఇస్తున్న బీజేవైఎం నాయకులు

## సమస్యలు పరిష్కరించాలి

**హైదర్‌నగర్,మార్చి25(ఆంధ్రజ్యోతి):** జేఎన్‌టీయూలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, సందీప్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం వర్సిటీ వైస్‌చాన్సలర్ కిషన్‌కుమార్‌రెడ్డిని కలిసి వారు వినతి పత్రం అందజేశారు. వర్సిటీలోని హాస్టల్ విద్యార్థుల సమస్యలు, బీటీఏ, ఎంటీఏ కోర్సుల్లో నెలకొన్న సమస్యలు, స్పోర్ట్స్ మెటీరియల్ తదితర వాటి గురించి చర్చించారు. కార్యక్రమంలో నాయకులు ఎత్తరి రమేష్, రంజిత్, జయరామ్ పాల్గొన్నారు.

## గోల్ఫ్ సెమీస్‌లో క్రుసేడర్స్

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** టీ9 చాలెంజ్ గోల్ఫ్ టోర్నమెంట్‌లో లావిస్టా క్రుసేడర్స్ జట్టు సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుంది. మంగళవారం గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్‌లో జరిగిన క్వార్టర్స్ పోరులో క్రుసేడర్స్ 3-2తో క్రైస్ డైరీపై గెలిచింది. రామ్, సమీర్, మాధవ్ క్రుసేడర్స్ విజయంలో కీలకపాత్ర పోషించారు. క్రుసేడర్స్‌తో పాటు సిమెట్రిక్స్, బంకర్, టుటోరూట్ జట్లు సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించాయి.

# పార్కింగ్ పరేషాన్

కాలనీల్లో పార్కింగ్ సమస్య తీవ్రంగా మారింది. ఆయా ప్రాంతాల్లో సెట్‌బ్యాక్ లేకుండా భవన నిర్మాణాలు చేపట్టారు. ఈ భవంతుల్లోనే హాస్టళ్ల నిర్వహిస్తున్నారు. దీంతో సెల్లార్లు వంట గదులుగా, నిత్యావసర వస్తువులు నిల్వ చేసుకునేందుకు వినియోగిస్తున్నారు. హాస్టల్స్‌లో ఉండే వారు వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. ఒకవేళ కాలనీల్లో అత్యవసర పరిస్థితి ఎదురైతే అంబులెన్స్, ఫైరింజన్ లోపలికి చేరుకునే పరిస్థితి లేదు.

- ఇష్టానుసారంగా హాస్టల్స్ ఏర్పాటు
- రోడ్డుపైనే వాహనాల పార్కింగ్
- భవంతులకు సెట్‌బ్యాక్ వదలని యజమానులు
- అత్యవసరం సమయాల్లో అంబులెన్స్, ఫైరింజన్ లోపలకు చేరలేని దుస్థితి
- రాయదుర్గంతోపాటు పలు ప్రాంతాల్లో పరిస్థితి ఇదీ..





రోడ్లపై పార్క్ చేసిన వాహనాలతో కుచించుకుపోయిన రహదారి

**రాయదుర్గం, మార్చి25 (ఆంధ్రజ్యోతి):** రాయదుర్గం, గౌలిదొడ్డి, నానక్‌రాంగూడ, ఖాజాగూడ, గచ్చిబౌలి, అంజయ్యనగర్, సిద్ధిఖ్‌నగర్, ఖాజాగూడ, ప్రశాంత్‌హిల్స్‌లో ప్రాంతాల్లో ఇష్టానుసారంగా హాస్టల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఐటీ కంపెనీలకు అతి సమీపంలో ఈ ప్రాంతంలో ఉండటంతో ఐటీ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులు, విద్యార్థులు ఇక్కడ ఉండేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి రావటానికి ట్రాఫిక్ సమస్య వల్ల ఎక్కువ సమయం పట్టడంతో ఈప్రాంత వాసుల భవనాలకు డిమాండ్ ఏర్పడింది. దీంతో 50, 60, 80, 100 గజాల్లో ఎటువంటి అనుమతులు, సెట్‌బ్యాక్‌లు లేకుండా ఐదు, ఆరు అంతస్తులు భవనాలు నిర్మించి హాస్టల్స్‌కు అద్దెలకు ఇస్తున్నారు. దీంతో పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయి. హాస్టల్స్ ఎదుట రాకపోకలు సాగించడానికి స్థానికులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో వాహనాలు తీసుకు వెళ్లే చోటు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు, పోలీసులు భవనాలకు పార్కింగ్ సౌకర్యం లేకపోయిన చర్యలు తీసుకుంటామని చెబుతున్నారే తప్ప ఆదిశగా పూనుకోవడం లేదు. కేవలం మాటలకే పరిమితం అవుతున్నారు.

- హాస్టల్స్ భవనాల్లోని సెలార్లు, పార్కింగ్ స్థలాలను వంట గదులు, డైనింగ్ అవసరాలకు కేటాయిస్తున్నారు. దీంతో హాస్టల్స్‌లో ఉండే వారు వాహనాలను వీధుల్లో రోడ్డుకిరువైపులా నిలుపుతున్నారు. పెద్ద పెద్ద వాహనాలు వెళ్లే పరిస్థితి లేక ఒక్కోసారి గొడవలు జరుగుతున్నాయి. ఇక్కడున్న డిమాండ్‌ను కొందరు ఆదాయవనరుగా మార్చుకొని వసతి గృహాలను అద్దెకు ఇచ్చి వెళ్లిపోతున్నారు. కొందరు తమ సొంతిళ్ల వదులుకోలేక ఇబ్బందులు పడలేక నలిగిపోతున్నారు.

### ప్రధాన సమస్యలు

- వీధుల్లోకి నీటి ట్యాంకర్లు వచ్చినప్పుడు రోడ్డుపై చోటులేకుండా పోతుంది. ట్యాంకర్ వెళ్లేంత వరకు రాకపోకలు చేయడానికి వీలులేదు.
- కొన్ని వసతి గృహాల వద్ద సీసీ కెమెరాలు లేకపోవడంతో తెల్లవారుజాము వాహనాలు చోరీకి గురవుతున్నాయి.
- వీధుల్లోకి అంబులెన్స్ వచ్చే వీలు వచ్చే వీలు లేకపోవడంతో రోగులు, అనారోగ్యంతో ఉన్న వారు కొంత దూరం వెళ్లి ఎక్కాల్సి వస్తుంది. స్కూల్, కళాశాలల విద్యార్థుల పరిస్థితీ ఇంతే.
- సెట్‌బ్యాక్‌లు లేకపోవడంతో ఏదైన అగ్నిప్రమాదం లాంటివి జరిగితే నష్ట పెద్ద మొత్తంలో జరిగే అవకాశం ఉంది. పరిసర ప్రాంత ఇళ్లకు కూడా మంటలు వ్యాపించి నష్టం ఎక్కువ మొత్తంలో ఉంటుంది.

### డ్రైనేజీ సమస్య వేధిస్తోంది

నివాస గృహాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ కావడంతో తరుచూ ఈ సమస్య తలెత్తుతుంది. హాస్టల్స్ నిర్వాహకులు వ్యర్థాలను ఇష్టానుసారం వదిలేయడంతో తరచూ పైపులైన్లు స్తంభిస్తున్నాయి. అదేవిధంగా రోడ్డుపై అక్రమ పార్కింగ్‌తో రాకపోకలు సాగించలేకతున్నాం. అధికారులు, పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– శ్రీనివాస్‌రావు, స్థానికుడు

# కొత్తకుంటలో మట్టి డంపింగ్

- పరిశీలించిన రంగనాథ్
- తొలగించాలని బిల్డర్స్‌కు సూచన
- సున్నం, తమ్మిడికుంట సందర్శన
- చెరువు పూడికతీత పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశం



కొత్తకుంట ప్రాంతంలో రంగనాథ్, అధికారులు

**హైదరాబాద్ సిటీ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** ఖాజాగూడ కొత్తకుంటను వంశీరాం బిల్డర్స్ మట్టితో నింపుతున్నట్టు హైడ్రా గుర్తించింది. మంగళవారం కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. వెంటనే మట్టి తొలగించాలని ఆ సంస్థ ప్రతినిధులకు సూచించారు. మూడు, నాలుగు రోజుల్లో తొలగించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు సంబంధిత విభాగాల సిబ్బంది పరిశీలన చేయాలని అభిప్రాయపడ్డారు. కొత్తకుంట ఆక్రమణపై ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ఆయన ఈ ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మాదాపూర్‌లోని తమ్మిడికుంట, సున్నం చెరువులను అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. చెరువుల్లో పూడికతీత పనులు యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

### నోటీసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్

**రాయదుర్గం, మార్చి25 (ఆంధ్రజ్యోతి):** నానక్‌రాంగూడలోని మణికొండ సర్వేనంబర్ 211లోని ప్లాట్‌నంబర్ 32కు హైడ్రా అధికారులు నోటీసులు ఇచ్చారని, అయితే వాటిని ఉపసంహరించుకోవాలని బీజేపీ నాయకులు, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఇదే ప్లాట్‌లో కాళీ మాత ఆలయానికి ఇబ్బంది కలుగుతుందని, హిందువులు, భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. వెంటనే అధికారులు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉందన్నారు. నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కబడ్డీ, ఖోఖో పోటీలు ప్రారంభం

- జేఎన్‌టీయూలో అంతర్ కాలేజీల క్రీడాపోటీలు..



క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న వీసీ కిషన్, చిత్రంలో స్పోర్ట్స్ సెక్రటరీ, పీడీ తదితరులు

**హైదరాబాద్ సిటీ, మార్చి25 (ఆంధ్రజ్యోతి):** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో వైస్‌చాన్సలర్ ట్రోఫీ పేరిట అంతర్-కళాశాల క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీకి అనుబంధ కళాశాలల నుంచి పురుషులు, మహిళల కబడ్డీ, ఖోఖో జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. క్రీడా పోటీలను ప్రారంభించిన వీసీ కిషన్ కుమార్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడాపోటీల్లో పాల్గొనడమే గెలుపుతో సమానంగా భావించాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమేనన్నారు. జేఎన్టీయూ నుంచి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులకు విశ్వవిద్యాలయం నుంచి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి దిలీప్, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్ కైలాష్ యాదవ్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్, తెలంగాణ జూడో అసోసియేషన్ సెక్రటరీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### 11 నుంచి అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 11 నుంచి 14 వరకు ఉత్సవాలు నిర్వహించాలని జేఎన్‌టీయూ నిర్ణయించింది. ఉత్సవ ఏర్పాట్లపై మంగళవారం వర్సిటీ అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల డైరెక్టర్లతో వీసీ కిషన్‌కుమార్ రెడ్డి సమీక్షించారు. మహిళా సాధికారత, మహిళల హక్కులు, రిజర్వేషన్ వల్ల చేకూరిన ప్రయోజనాలు తదితర అంశాలపై వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల నిర్వహణ కోసం అవసరమైన మేరకు కమిటీలు నియమించాలని రిజిస్ట్రార్, రెక్టార్‌లను ఆదేశించారు. వివిధ విభాగాలు, కాలేజీల్లో చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను రిజిస్ట్రార్‌కు అందజేయాలని ప్రిన్సిపాల్స్‌కు, డైరెక్టర్లకు సూచించారు.

# నిర్వహణ లేక నిరుపయోగం

- తుప్పుపడుతున్న 'ఓపెన్ జిమ్' పరికరాలు
- నియోజకవర్గవ్యాప్తంగా ఇదే దుస్థితి



భారతీనగర్, గచ్చిబౌలిలో విరిగిన ఓపెన్ జిమ్ పరికరాలు



**మియాపూర్, మార్చి25(ఆంధ్రజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఓపెన్‌జిమ్‌లు నిరుపయోగంగా మారాయి. అధికారులు వాటి పర్యవేక్షణ విస్మరించడంతో పరికరాలు తుప్పుపట్టిపోవడం, విరిగిపోతుండటం జరుగుతున్నాయి. ఇదే తరహా పరిస్థితి భారతీనగర్ డివిజన్‌లో ఉంది. పర్యవేక్షణ కొరవడటంతో సామగ్రి నిరుపయోగంగా మారింది. ఎంఐజీలో కాలనీలో లక్షలు వెచ్చించి ఏర్పాటు చేస్తే వస్తువులు ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. మియాపూర్, గచ్చిబౌలి, టీఎన్‌ఓజీకాలనీ, టెలికాంనగర్‌లో ఓపెన్ జిమ్‌లను స్థానిక ప్రజలు అభిప్రాయాలు తీసుకోకుండా ఏర్పాటు చేశారు. కాలనీలకు దూరంగా ఉండటంతో ఎవరూ కూడా ఈ ప్రాంతాలకు వెళ్లడం లేదు. చందానగర్ డివిజన్ పరిధిలో హఫీజ్‌పేట, మాదాపూర్‌లో ఏర్పాటు చేసినా వాటి నిర్వహణ సవ్యంగా ఉండేటట్లు చూడాలని పలువురు కోరుతున్నారు.





గచ్చిబౌలి: మాట్లాడుతున్న జగదీశ్వర్‌గౌడ్

## రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలి

**మియాపూర్, మార్చి25 (ఆంధ్రజ్యోతి):** రాజీవ్ యువవికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మంగళవారం తెలిపారు. ఏప్రిల్ 5 లోపు మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం రాజీవ్‌యువ వికాస పథకంలో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.4లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అందులో కనీసం 60 నుంచి 80 శాతం సబ్సిడీ కూడా అందిస్తుందని వివరించారు. దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్, కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్టు, లబ్ధిదారుడి సెల్ నంబర్, బ్యాంక్ పాస్ బుక్ ఉండాలని తెలిపారు. కుటుంబ సభ్యుల్లో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు.

### నల్లగండ్లలో అవగాహన కార్యక్రమం

**గచ్చిబౌలి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం నల్లగండ్లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజీవ్ యువ వికాసంపై యువతకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా నిరుద్యోగులు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పథకం అమలు చేస్తున్నారన్నారు. యువతకు స్వయం ఉపాధి నిమిత్తం రూ. 4 లక్షల వరకు ఆర్థిక సాయం అందనుందన్నారు. రుణాలు తీసుకుంటే 60 నుంచి 80 శాతం వరకు సబ్సిడీని సైతం అందుతుందన్నారు. ఈ అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పథకం లబ్ధి పొందేందుకు వచ్చేనెల 5 లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ భూములు ప్రైవేటుపరం కానివ్వం

- బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్

**గచ్చిబౌలి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** ఆలయ భూములను ప్రైవేటుపరం కానివ్వమని, వీటిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలనే ప్రయత్నాలను మానుకోవాలని భారతీయ జనతా పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ ప్రభుత్వానికి సూచించారు. మంగళవారం మసీదుబండలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఒక వర్గానికే కొమ్ము కాస్తోందన్నారు. ఈ వర్గానికి చెందిన ఆస్తులను వదిలేసి కేవలం దేవాలయాలకు సంబంధించిన ఆస్తులను కాజేయాలని యత్నిస్తోందన్నారు. హైడ్రాను అడ్డంపెట్టుకొని ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని విమర్శించారు. దేవాలయాల భూములను కొల్లగొట్టాలనే చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. వక్ఫ్‌భూముల జోలికి వెళ్లకుండా కేవలం ఆలయాల భూములకే నోటీసులు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు.

## ఆకట్టుకున్న 'ప్రవాహం' చిత్ర ప్రదర్శన

- చిత్రకారుడు శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అభినందన



**హైదరాబాద్ సిటీ, మార్చి25(ఆంధ్రజ్యోతి):** సొంతూరు మీద మమకారంతో తన స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామ వీధుల సౌందర్యాన్ని, గృహసముదాయాలు, చెట్టుచేమలు, పుట్టలు, చెరువుగట్లు వంటి ప్రకృతి సోయగాలను కాన్వాస్‌పై అద్భుతంగా చిత్రించాడు శ్రీనివాస్ మంచా. సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఫైన్ ఆర్ట్స్ పూర్తిచేశారు. అయితే మాదాపూర్ స్టేట్ ఆర్ట్‌గ్యాలరీలో 'ప్రవాహం'పేరుతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఇది సందర్శకులను ఆకట్టుకుంది. కాగా, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న కూడా సందర్శించారు. 'ప్రతి పెయింటింగ్ ప్రకృతి రమణీయతకు, పల్లె అందాలకు అద్దంపడుతోందని' ఆయన కొనియాడారు. చిత్రకారుడి సృజనాత్మకతను అభినందించారు.



## విద్యుత్ కార్మికులకు రక్షణేది..?



సేఫ్టీ లేకుండా స్తంభం ఎక్కి కనెక్షన్ ఇస్తున్న కార్మికుడు

కుత్బుల్లాపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ కార్మికుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంది. ఎక్కడ తీగలు తెగినా... కొత్త కనెక్షన్ ఇవ్వాలన్నా... సదరు కార్మికులు స్తంభాలను ఎక్కాల్సి ఉంటుంది. అయితే వారు అనుకోకుండా ప్రమాదవాత్తు కింద పడితే అంతే సంగతులు. మంగళవారం కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణనగర్ గాంధీ విగ్రహం వద్ద ఓ కార్మికుడు ఎలాంటి సేఫ్టీ లేకుండా స్తంభం ఎక్కుతుండటం ఆంధ్రజ్యోతి కంటపడింది. ఇలా పని చేయించే అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

## చలివేంద్రం ప్రారంభం

దుండిగల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): బహదూర్‌పల్లిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు క్రిష్ణమూర్తి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రంగయ్య, రాజశేఖర్‌రెడ్డిలు ఉన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి



అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద రోడ్లపై పారుతున్న డ్రైనేజీ

నిజాంపేట్,మార్చి 25(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్, నిజాంపేట రోడ్డు అంబేద్కర్ చౌరస్తా వద్ద నిత్యం డ్రైనేజీ ఏరులై పారుతోంది. దీంతో స్థానికులు, వాహనదారులు నానా ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా ప్రశాంతి గోల్డెన్‌హిల్స్, వీరనారి ఐలమ్మ పార్కు రోడ్డులో డ్రైనేజీ పారుతుంది. ఈ విషయాన్ని అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. దుర్వాసనతో ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ అధికారులు పొంగుతున్న డ్రైనేజీని కట్టడి చేస్తే బాగుంటుంది.



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న శ్రీశైలంగౌడ్

## సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

షాపూర్‌నగర్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో రోజువారి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన స్థానిక సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?



మహదేవపురం రోడ్డులో విరిగిన ప్లాస్టిక్ డివైడర్లు

గాజులరామారం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదాలు అరికట్టడానికి ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ డివైడర్లను వాహనదారులు ఇష్టారీతిన వాహనాలను నడిపించడంతో అవి విరిగిపోతున్నాయి. గాజులరామారం డివిజన్‌లోని మహదేపురం చౌరస్తా నుంచి గాజులరామారం గ్రామ చౌరస్తా వరకు ప్రధాన రోడ్డులో వందల కొద్ది ప్లాస్టిక్ డివైడర్లను జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన కొద్దికాలంలోనే అవి అధ్వాన్న స్థితికి చేరుకున్నాయి. రాత్రి సమయంలో వాహనదారులు ఎదురెదురుగా వస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. ఈమధ్య కాలంలో మహదేవపురం చౌరస్తా నుంచి గాజులరామారం గ్రామానికి వచ్చే కారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడిని శ్రీరాంనగర్ మూలమలుపు వద్ద ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. అసలే ఇరుకు రోడ్డు కావడం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం, దీనికి తోడు అధికారులు ఏర్పాటు చేసిన డివైడర్లు విరిగిపోవడం ఈ ప్రమాదాలకు కారణమవుతున్నాయని గాజులరామారం గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో డివైడర్లను ఏ ర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

### త్వరలోనే పరిష్కారం



గతంలో ఏర్పాటు చేసిన డివైడర్లు విరిగిపోయిన మాట వాస్తవమే. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తాం. రోడ్డు విస్తరణ జరుగనున్న నేపథ్యంలో అప్పుడు శాశ్వత డివైడర్లను ఏర్పాటు చేస్తామని అన్నారు.

- శ్రీనివాస్, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ

# పక్కదారి పడుతున్న డొమెస్టిక్ సిలిండర్లు

● పట్టించుకోని అధికారులు



చింతల్ సురేందర్‌రెడ్డినగర్‌లో డొమెస్టిక్ సిలిండర్‌ను వినియోగిస్తున్న టీ దుకాణం నిర్వాహకుడు



వెంకటేశ్వరనగర్‌లో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో డొమెస్టిక్ సిలిండర్‌ను వినియోగిస్తున్న దృశ్యం



జీడిమెట్లలో గృహ వినియోగ సిలిండర్‌ను వినియోగిస్తున్న టిఫిన్ సెంటర్ యజమాని

కుత్బుల్లాపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): నగర శివారులోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పడుతున్నాయి. కేవలం గృహ ఉపయోగాలకు మాత్రమే వీటిని వినియోగించాలి. కానీ టీ దుకాణాలు మొదలుకుని టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, రెస్టారెంట్లలో ఉపయోగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. తక్కువ ఒత్తిడిని తట్టుకునే విధంగా ఉండే ఈ సిలిండర్లను హోటళ్లలో ఉపయోగించడం వల్ల పేలిపోయే ప్రమాదముంది. ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చే గ్యాస్ సిలిండర్ల సంఖ్య ఆయా కంపెనీలకు బట్టి నిర్ణయిస్తుంది. సంవత్సరానికి సుమారుగా 6 సిలిండర్ల వరకు ఇస్తారు. అదే చిన్న కుటుంబాలైతే సంవత్సరానికి 4 వరకు మాత్రమే సరిపోతున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని గ్రహించిన కొందరు మిగతా రెండు సిలిండర్లను బ్లాక్‌లో విక్రయించేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా సంబంధిత పౌర సంబంధాలశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం, గ్యాస్ సరఫరా దారుల నిబంధనల ప్రకారం కమర్షియల్ స్థానంలో గృహ వినియోగ సిలిండర్లను ఉపయోగించడం చట్ట విరుద్ధం. కమర్షియల్ సిలిండర్లలోని గ్యాస్ ఎక్కువ సామర్థ్యం ఉండటం వల్ల ఎంత సేపు గ్యాస్ ఉపయోగించినా పేలేందుకు ఆస్కారం ఉండదు. అదే తక్కువ సామర్థ్యం గల డొమెస్టిక్ సిలిండర్లను ఎక్కువ సమయం ఉపయోగిస్తే వేడిమికి తట్టుకోలేక పేలిపోయే ప్రమాదం ఉంది.

### పత్తాలేని యంత్రాంగం

డొమెస్టిక్ సిలిండర్లను కేవలం ప్రజలు గృహావసరాల కోసం మాత్రమే ఉపయోగించాలి. ఈ సిలిండర్లను కమర్షియల్‌గా వినియోగించకుండా పౌర సరఫరాలశాఖ నిఘా పెట్టాలి. అందుకు తగ్గట్లుగా తనిఖీలు చేయడంలేదని సమాచారం. ప్రభుత్వం కూడా బ్లాక్ దందాపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

### ఏజెన్సీల అత్యాశ

కమర్షియల్ కన్నా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం రాయితీతో అందిస్తుండటంతో హోటల్స్ నిర్వాహకులు వాటి కోసం తాపత్రయపడుతున్నారు. ఇదే అదునుగా ఏజెన్సీల నిర్వాహకులు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేసే సిబ్బందితో బ్లాక్ దందాకు తెరలేపి అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. సాధారణంగా రూ.855 లకు మాత్రమే ప్రజలకు అందజేసే సిలిండర్లను రూ.1100ల నుంచి రూ.1300ల వరకు బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### చర్యలు తీసుకుంటాం

ఈ విషయంపై పౌర సరఫరాల శాఖ అధికారి కల్యాణ్‌ను వివరణ కోరగా.. డొమెస్టిక్ సిలిండర్లను ఉపయోగిస్తున్న హోటళ్లు, ఇతరత్రా వారి లోకేషన్ పంపండి తనిఖీలు చేస్తామన్నారు. చట్ట విరుద్ధంగా ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్ నుంచి కాలనీలకు వెళ్లే రోడ్డులో ఉన్న గుంతల్లో నిలిచిన వరద నీరు



కాలనీల నుంచి బాలానగర్ వైపునకు తిరిగే రోడ్డులో ఉన్న గుంతలు

## గుంతలు పూడ్చి ప్రమాదాలు అరికట్టాలి

కుత్బుల్లాపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం నుంచి బాలానగర్ వైపు వెళ్లే రోడ్డులో గుంతలు ఉన్నాయి. ప్రధానంగా చింతల్ హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి మలుపు వద్ద గుంతలు వాహనదారులకు ప్రాణసంకటంగా మారాయి. సుదర్శన్‌రెడ్డినగర్, ఇంద్రసింగ్‌నగర్, వాణినగర్, శ్రీనివాస్‌నగర్, మల్లిఖార్జుననగర్, ప్రసూననగర్, పద్మానగర్ ఫేజ్-2, వాజ్‌పాయినగర్, సంజీవయ్యనగర్, శ్రీఎల్లమ్మ దేవాలయం, బాపునగర్‌తో పాటు పలు కాలనీలకు చెందిన ప్రజలు ఈ మలుపు నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు మీదుగా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు.

అదేవిధంగా షాపూర్‌నగర్ నుంచి బాలానగర్ వైపు వెళ్లే వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. సర్కిల్ పరిధిలో తక్షణ మరమ్మతుల బృందాలు ఉన్నప్పటికీ మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అధికారుల నిఘా ఏమాత్రం లేకపోవడం ఇక్కటి ప్రజల పాలిట శాపంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు పక్కనున్న గుంతలను పూడ్చి ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

# భూ బదలాయింపులో అవకతవకలు

● దర్యాప్తు చేస్తున్న ఇన్ కంటాక్స్ అధికారులు

● రెవెన్యూ అధికారుల అరెస్ట్ తప్పవంటూ చర్చ

జీడిమెట్ల, మార్చి25(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం లాల్‌సాబ్‌గూడ సర్వే నంబర్లు 402, 403, 422/1లలో జరిగిన రూ.23 కోట్ల భూబదలాయింపు లావాదేవీల్లో జరిగిన అవకతవకలపై తహసీల్దార్ అబ్దుల్ రహమాన్‌పై ఇన్‌కంటాక్స్ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. కర్నూల్‌కు చెందిన మృతుడు వాకిటి సుధాకర్‌కి చెందిన 5 ఎకరాల 5 గుంటల స్థలాన్ని అతని సోదరుని కుమారుడు తానే లీగల్‌హేర్ అని సర్టిఫికెట్ తీసుకువచ్చి కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారుల అండదండలతో తన పేరు మీదకి మార్చుకున్నాడు. సుధాకర్ మరదలు ధనమ్మ ఈ భూమి వాస్తవానికి మాకు చెందిందని జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమె ఫిర్యాదుతో పోలీసులు సుధాకర్, చిలుకూరి వెంకట్రామిరెడ్డి, శ్రీధర్, నర్సింహ, రాజుగౌడ్, శైలేందర్, వెంకటేశ్‌నాయక్, బానాల హన్మంత్‌రెడ్డి, కృష్ణ, రాజేష్, సాయికుమార్ నాయక్‌లపై కేసు నమోదు చేశారు. డాక్యుమెంట్ చేసే సమయంలో రూ.23 కోట్ల లావాదేవీలు జరిగినట్టు మండల తహసీల్దార్ సర్టిపై చేయడం ప్రస్తుతం పెద్ద వివాదంగా మారింది. రూ.23కోట్లు ఏ రూపంలో ఎక్కడికి చేరాయనే విషయంపై ఇన్‌కంటాక్స్ అధికారులు విచారణ ప్రారంభించారు. ఇదిలా ఉండగా ఇప్పటికే జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ దీనికి సంబంధించి అన్ని పత్రాలను సేకరించారు. అదేవిధంగా ధనమ్మ తనకే ఈ భూమిపై హక్కుఉందని ముందుకు రావడంతో ఆమె దగ్గర ఉన్న డాక్యుమెంట్లను కూడా పరిశీలిస్తున్నారు. అనంతరం అరెస్టుల పర్వం కొనసాతుందని పోలీసులు పేర్కొంటున్నారు.

ఏది ఏమైనా ఈ కేసు వెలుగులోకి రావడంతో కుత్బుల్లాపూర్ మండల కార్యాలయంలో సాగుతున్న అవినీతి భాగోతం ఒక్కసారి వెలుగులోకి వచ్చింది. ఈకేసులో కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు తప్పకుండా జైలుకు వెళ్లే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని చర్చించుకుంటున్నారు.

# ఆక్రమణల తొలగింపులో నిర్లక్ష్యం

● కుత్బుల్లాపూర్‌లో ఆగని భూ కబ్జాలు



సర్వే నంబర్ 79లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి

జీడిమెట్ల, మార్చి 25(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండల పరిధిలో కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు కబ్జాదారుల పాలవుతున్నాయి. ఈ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. వీటి పరిరక్షణ కోసం ఏర్పాటైన హైడ్రా నామమాత్రంగా చర్యలు తీసుకుంటుండడంతో కబ్జాదారులకు అడ్డూ అదుపు లేకుండాపోతుంది. ఇటీవల కాలంలో హైడ్రా అధికారులు కుత్బుల్లాపూర్ మండల ప్రాంతంలోని ఫాక్స్‌సాగర్, జగద్గిరిగుట్ట, గాజులరామారం, పరికిచెరువు ప్రాంతాల్లో పర్యటించి కబ్జాకు గురైన స్థలాలను పరిరక్షిస్తామని స్థానికులకు హామీ ఇచ్చి వెళ్లారు. ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంపై స్థానికుల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గాజులరామారం ప్రాంతంలోని సర్వే నంబర్ 307, 342, 329/1, 79లలో కబ్జాలు సాగుతూనే ఉన్నాయి. సర్వే నంబర్ 79లోని స్థలంపై కొందరు కోర్టును ఆశ్రయించారు. కోర్టు నిర్ధారించి తీర్పు ఇచ్చినా టీజీఐఐసీ, రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

అదేవిధంగా జగద్గిరిగుట్ట ప్రాంతంలోని సర్వే నంబర్ 348/1లో గల భూదేవిహిల్స్ ప్రాంతంలోని పరికిచెరువు, వేంకటేశ్వరస్వామి ఆలయ భూములలో భారీ ఎత్తున ఆక్రమణలు జరగ్గా, గుర్తించిన హైడ్రా అధికారులు కబ్జాదారులకు రెండుసార్లు నోటీసులు జారీచేశారు. కబ్జాదారులు ఈ నోటీసులు తీసుకుని ఆర్డీఓ వద్ద అప్పీల్ అయినట్టు తెలుస్తుంది. ఈ నిర్మాణాలను తొలగిస్తామని చెప్పి స్థానికుల హామీ ఇచ్చివెళ్లిన హైడ్రా అధికారులు తిరిగి ఎందుకు ఈ ప్రాంతంవైపు తొంగిచూడటం లేదని స్థానికుల్లో చర్చాంశనీయంగా మారింది. వేంకటేశ్వరస్వామి ఆలయ భూముల కబ్జాల విషయంలో స్థానిక దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి పాత్రపై పలు పార్టీల నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పరికిచెరువులో భూ ఆక్రమణలను తొలగించకపోవడం కూడా వివాదాస్పదంగా మారింది. కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను కాపాడలేని రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### వినతిపత్రం



పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా జ్యూట్, పేపర్ బ్యాగులు ఉపయోగించేలా ప్రజలను చైతన్య పర్చాలని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జలమండలి అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తున్న సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్

- కుత్బుల్లాపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి)

## క్రైమ్ సమాచారం



బాధితులకు సెల్‌ఫోన్లు అందించిన డీసీపీ కె.సురేష్‌కుమార్

### బాధితులకు సెల్‌ఫోన్ల అందజేత

జీడిమెట్ల, మార్చి 25(ఆంధ్రజ్యోతి): బాలానగర్ పరిధిలో దొంగతనానికి గురైన, పోగొట్టుకున్న 126 సెల్‌ఫోన్లను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి మంగళవారం బాధితులకు డీసీపీ కె.సురేష్‌కుమార్ అందజేశారు. ఆయన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సెల్‌ఫోన్ల విలువ దాదాపు రూ.28లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో -35, జీడిమెట్ల-23, బాచుపల్లి-18, సనత్‌నగర్-17, కూకట్‌పల్లి-14, అల్లాపూర్-9, జగద్గిరిగుట్ట-7, బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరధిలో-3 మొత్తం 126 సెల్‌ఫోన్‌లు బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు జి.హనుమంతురావు, శ్రీనివాస్‌రావు, సిఐలు పాల్గొన్నారు.

### వేర్వేరు ఘటనలో ముగ్గురి అదృశ్యం



అదృశ్యమైన వ్యక్తులు

గాజులరామారం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. సీఐ భరత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సూరారం ఆర్‌జీకెకు చెందిని సోమరాజు(80)మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఆచూకి తెలియకపోవడంతో అతడి కొడుకు గోపాలక్రిష్ణ సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

● సూరారం కృషి కాలనీకి చెందిన జనార్ధన్ (52) ఈ నెల 24న ఉదయం ఇంటి నుంచి పని నిమిత్తం బయటికి వెళ్ళాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో భార్య విజయ మంగళవారం పోలీసుకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**మరో సంఘటనలో..**



చరణ్

సూరారం సాయిబాబానగర్‌కు చెందిన బోయమ్మ మనవడు మైనర్ చరణ్ అలియాస్ ప్రేమ్ సోమవారం ఇంటి ముందు ఆడుకొంటూ ఎక్కడికో వెళ్ళిపోయాడు. బాలుడి కోసం బోయమ్మ తెలిసిన వారిని, చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం సూరారం పోలీసులకు ఫిర్యాదుచేసింది. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### గంజాయి విక్రేత అరెస్ట్

● 260 గ్రాముల గంజాయి స్వాధీనం

గాజులరామారం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొని అతడి వద్ద నుంచి 260 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొన్న సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. ఎస్ఐ క్రిష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 24న క్రిష్ణ, సిబ్బందితో కలసి పెట్రోలింగ్ చేస్తుండగా గాజులరామారం నల్లగుట్ట నరసింహాస్వామి ఆలయ సమీపంలో ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడని సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు చింతల్ సంజవయ్యనగర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్(34) గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు అతడిని పట్టుకొనే ప్రయత్నం చేయగా పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు చాకచాక్యంగా వెంబడించి పట్టుకొని అతడి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

### ఊరు వెళ్ళివచ్చేసరికి ఇల్లుగుల్ల

● రెండు తులాల బంగారం, 30తులాల వెండి, రూ.50వేల నగదు మాయం



పగలగొట్టి ఉన్న బీరువా

గాజులరామారం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఊరు వెళ్లి వచ్చేసరికి ఇల్లుగుల్ల అయిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజులరామారంకు చెందిన సిద్దప్ప కార్తీక వెంచర్ స్పేస్‌లో కుటుంబసభ్యులతో కలసి నివాసం ఉంటున్నాడు. ఈ నెల 22న కుటుంబ సభ్యులతో కలసి బీదర్‌కు వెళ్లాడు. మంగళవారం తిరిగి ఇంటికి వచ్చిచూడగా ఇంటి తలుపులు పగలగొట్టి ఉన్నాయి. బీరువాలోని వస్తువులన్నీ కిందపడి కనిపించాయి. బీరువాలో పెట్టిన రెండు తులాల బంగారం, 30తులాల వెండి, రూ.50వేల నగదు కనిపించలేదు. దీంతో సూరారం పోలీసులకు మంగళవారం సిద్దప్ప ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు సీసీ పుటేజ్‌ను పరిశీలించగా ఓ వ్యక్తి లోపలికి వెళ్ళి, బయటకు వస్తున్నట్లు కనిపించింది. దీంతో పోలీసులు సీసీ పుటేజ్‌లను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

### ఇద్దరు నేరస్తుల బైండోవర్

పేట్‌బషీరాబాద్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అధికారాలు రావడంతో మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ఇద్దరు పాత నేరస్తులను మంగళవారం బైండోవర్ చేశారు. మేడ్చల్ జోన్ పరిధిలోని దుండిగల్, అల్వాల్ పోలీస్‌స్టేషన్ల పరిధికి చెందిన ఇద్దరు నేరస్తులకు మంచి ప్రవర్తన కోసం ఒక సంవత్సరం పాటు బైండోవర్ చేశారు. గతంలో ఈ బైండోవర్స్ చేసే అధికారం మండల రెవెన్యూ తహసీల్దార్‌కు ఉండేది. ప్రస్తుతం మారిన నిబంధనల మేరకు స్పెషల్ ఎగ్జిక్యూటివ్ అధికారాలు రావడంతో మొట్టమొదటిగా మేడ్చల్ జోన్ డీసీపీ ఇద్దరిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# మూలనపడిన జీహెచ్ఎంసీ జిమ్‌లు

● పట్టించుకోని అధికారులు

● దుమ్ముకొట్టుకుపోతున్న జిమ్ పరికరాలు

జీడిమెట్ల, మార్చి 25(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ అధికారులు కాలనీలు, బస్తీల్లో కోట్ల రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన జిమ్‌లు నేడు మూలనపడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో జిమ్ గదులు తెరిచేవారు లేక పరికరాలు మట్టికొట్టుకుపోతున్నాయి. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో అనేక బస్తీలు, కాలనీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. జిమ్‌ల నిర్వహణపై కనీసం జీహెచ్ఎంసీ అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్‌నాయక్ నాయక్‌నగర్‌లో దాదాపు రూ.50లక్షల వ్యయంతో ఇండోర్ జిమ్ ఏర్పాటు చేశారు. అధికారులు అందించిన కొన్ని పరికరాలు పూర్తిగా పాడైపోయాయి. స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఈ జిమ్‌ను కొంత కాలం తమ నియంత్రణలో నడిపారు. నిర్వహణ వ్యయాన్ని భరించలేకపోవడం, జిమ్‌కోచ్‌లు లేక పూర్తిగా అవి మూలనపడ్డాయి.



ఎస్ఆర్‌నాయక్‌నగర్‌లో దుమ్ముకొట్టుకుపోయిన జిమ్